61) గుజ్జరి

ప॥ ఆర్తుడ నేను నీకడ మెందును లేను। మూర్తిత్రయాత్మక మొగి గరుణించవే॥

చ॥ సర్వసాక్షివి నీవు సర్వాంతరంగుడవు। సర్వసర్వంసహాచక్రవర్తి।
నిర్వాణమూర్తి నిగమాంతకీర్తి। సర్వాపరాధములు క్షమియింపవే॥

చ॥ పరమాత్ముడవు నీవు పరంజ్యోతివి నీవు। పరమ పరానంద పరమపురుషా।
కరిరాజవరదా కారుణ్యనిలయా। శరణాగత నన్ను సరి గావవే॥

చ॥ అణువులోపలినీవు ఆదిమహత్తును నీవు। ప్రణుతశ్రీవేంకటప్రచురనిలయా।
అణిమాదివిభవా ఆద్యంతరహితా। గణుతించి నాపాల గలుగవే నీవు॥